01ATP26F_01ATP26F.qxd 26-12-2025 PM 11:22 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 27 డిసెంబర్ 2025 పేజీలు : 04


# ఏడీసీసీ బ్యాంకు భవన నిర్మాణానికి భూమిపూజ

**- దశాబ్దాల కల నెరవేర్చుతున్నాం - కళ్యాణదుర్గం శాఖలో 92 కోట్ల లావాదేవీలు - ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**





ఏడీసీసీ బ్యాంకు భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం , సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, డిసెంబర్ 26 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఏడీసీసీ బ్యాంకుకు స్వంత భవనం లేక దశాబ్దాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సిబ్బంది, ఖాతాదారుల కల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం నెరవేరబోతోందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. బ్యాంకుకు నూతన భవనం నిర్మాణంతో సేవలు మరింత మెరుగవుతాయని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం కళ్యాణదుర్గం ఏడీసీసీ బ్యాంకు నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే సురేంద్ర బాబు భూమి పూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, సీఈఓ సురేఖ రాణి, చాపిరి సింగిల్‌విండో చైర్మన్ మల్లిపల్లి నారాయణ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ, రైతు కుటుంబం నుంచి వచ్చిన కేశవరెడ్డి ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంకు చైర్మన్‌గా ఉండటం ఈ ప్రాంత రైతులకు గొప్ప వరమని అన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సంక్షేమం, అభివృద్ధిని పక్కన పెట్టకుండా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. కళ్యాణదుర్గం ప్రాంతం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని, బ్యాంకు భవనంతో పాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు స్థలం కేటాయించడం కూడా పురోగతికి నిదర్శనమన్నారు. ఈ ప్రాంతంలో పేద కుటుంబాల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసిస్తున్న నేపథ్యంలో ఎడ్యుకేషన్ లోన్ల మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రైతులకు పంటను రుణాలే కాకుండా మహిళా సంఘాలకు కూడా వితోదికంగా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకుకు వచ్చే రైతులకు సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.. కళ్యాణదుర్గం ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా వరల్డ్ బ్యాంకు ఎంపిక చేయడం వల్ల అభివృద్ధి అవకాశాలు మరింత పెరుగుతాయని, బీటీపీ పనులు వేగంగా సాగుతున్నాయని, త్వరలో పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా వైసీపీ పాలనలో రైతుల సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. నూతన బ్యాంకు నిర్మాణంతో పాటు అంబేద్కర్ సర్కిల్ నుండి బ్యాంకు మార్గంలో రోడ్డు కూడా నిర్మించాలని ఎమ్మెల్యే సూచించారు. అంతేకాకుండా బ్యాంకుకు వచ్చి గ్రామీణ రైతులు ప్రజలకు ఖాతాదారులకు అతిథి గృహం లాగా ఏర్పాటు చేయాలని సూచించారు , సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్ల కోసం హాలు, గదులు కూడా ఏర్పాటు చేస్తామని, ఆరు నెలల్లో భవన నిర్మాణం పూర్తి చేసి కార్యకలాపాలు ప్రారంభిస్తామని బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఈవో సురేఖ రాణి మాట్లాడుతూ కళ్యాణ్ దుర్గం శాఖలో సుమారు 20 కోట్ల డిపాజిట్లతో పాటు మరో 72 కోట్ల మేరకు లావాదేవీలు జరిగినట్లు తెలిపారు. రైతులకు ప్రజలకు నేషనల్ బ్యాంకులతో సమానంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సేవలు విస్తరించేందుకు కృషి జరిగిందని తెలిపారు. సమావేశానికి ముందు బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి ఎమ్మెల్యే సురేంద్రబాబులను సొసైటీ పాలకవర్గాలు శాలువల కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, సొసైటీ చైర్మన్లు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు

**- జగన్ కు మంత్రి సవిత హెచ్చరిక - పీపీపీ మోడల్ లో వైద్య కళాశాలల నిర్మాణానికి కేంద్రం మద్దతు - జగన్ ఇచ్చిన ఇల్లన్నీ బాత్ రుమ్ లకు ఎక్కువ బెడ్ రూమ్ లకు తక్కువ - వైసీపీ హయాంలో జగనన్న ఇళ్లపై మంత్రి సెటైర్లు - 2029 నాటికి పేదల సొంతింటి కల నిజం చేస్తాం : మంత్రి సవిత**





సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత , పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న మంత్రి సవిత

**పెనుకొండ డిసెంబర్ 26 (ప్రభాతవార్త)**

పీపీపీ మోడల్ లో మెడికల్ కళశాలల నిర్మాణానికి ముందుకొచ్చే కాంట్రాక్టర్లను జైలుకు పంపిస్తామని వైసీపీ బెదిరింపులకు పాల్పడుతోందని,అదే బెస్ట్ మోడల్ అని సమర్థించిన ప్రధాన మంత్రి నరేంద్రమోడిని, కేంద్రమంత్రి అమిత్ షాను కూడా అరెస్ట్ చేస్తాం అని ప్రకటించగలరా.? అని జగన్ కు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత సవాల్ విసిరారు. అకృత్యాలు,దౌర్జన్యాలు,బెదరింపులతో రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడానికి చూస్తే సహించేది లేదని జగన్‌ను, వైసీపీ నేతలను మంత్రి హెచ్చరించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని పెనుకొండ,రొద్దం, సోమందేపల్లి మండలాలకు చెందిన 607 మంది లబ్ధిదారులకు ఇంటి నివేశ స్థల ధ్రువీకరణ పత్రాలను మంత్రి సవిత పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. కూడు,గూడు, గుడ్డ నినాదంతో అన్న ఎన్టీఆర్ టీడీపీని ఏర్పాటు చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు 2029నాటికి రాష్ట్రంలో పేదలందరికీ సొంతింటి కలను నెరవేర్చాలనే సంకల్పంతో పాలన సాగిస్తున్నారన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేశామన్నారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు, కాలువలు నిర్మిస్తున్నామన్నారు.సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి జగన ఓర్వలేకపోతున్నాడని మంత్రి సవిత విమర్శించారు. ప్రజలు సైతం చంద్రబాబు పాలనకు జై కొడుతుండడంతో జగన్ వైసీపీ నాయకులు రప్పా...రప్పా... అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్ లో నిర్మించి,పేదలకు వైద్య విద్య, ఉచిత కార్పొరేట్ వైద్యం త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సీఎం చంద్రబాబు ఆశిస్తుంటే జగన్ అడ్డుకుంటున్నారన్నారు. పీపీపీ మోడల్ లో వైద్య కళాశాలలు నిర్మించే కాంట్రాక్టర్లను జైలు పంపిస్తామని బెదిరిస్తున్నారని మండిపడ్డారు. వైద్య కళాశాలలను పీపీపీ మోడల్ లో నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం మద్దతిచ్చిందని, ఇప్పుడు ప్రధాని నరేంద్రమోడిని,కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను అరెస్టు చేస్తామని ప్రకటించగలవా..? అని మంత్రి సవిత సవాల్ విసిరారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి అడ్డుకుంటే సహించేదిలేదని జగన్‌ను హెచ్చరించారు. వైసీపీ నాయకులు, జగన్ బెదిరింపులకు రాష్ట్రంలో భయపడే వారెవరూ లేరని మంత్రి సవిత స్పష్టంచేశారుఆ ఇళ్లు బాత్ రూమ్ లకు ఎక్కువ బెడ్ రూమ్ లకు తక్కు201419 మధ్య కాలంలో రాష్ట్రంలో పేదల సొంతింటి నిర్మాణానికి అప్పటి టీడీపీ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిందని మంత్రి సవిత గుర్తు చేశారు. తరవాత వచ్చిన పేదల సొంతింటి కలను నిర్వీర్యం చేశారన్నారు. సెంటు స్థలంలో బాత్ రూమ్ కు ఎక్కువ బెడ్ రూమ్ కు తక్కువ ఇళ్లను నిర్మించారన్నారు.ఆ అయిదేళ్లలో ఇళ్ల నిర్మాణాలను బిల్లులు కూడా చెల్లించలేదన్నారు. 2024లో అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం జగన్ అర్థాంతరంగా నిలిపేసిన ఇళ్లను నిధులిచ్చి, గృహ ప్రవేశాలు చేయించామన్నారు. జగనన్న ఇళ్ల పేరుతో భారీ దోపిడికి పాల్పడ్డారని మంత్రి సవిత విమర్శించారు.అర్హులందరికీ సొంతిళ్లుఅంతకు ముందు పెనుకొండ తహసీల్దార్‌కార్యాలయంలో పెనుకొండ, రొద్దం, సోమందేపల్లి మండలాలకు చెందిన 607మందిలబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లు మంత్రిసవిత పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అర్హులైన పేదలందరి సొంతింటి కల నెరవేర్చుతామన్నారు. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు పేదల ఇంటి కోసం కేటాయిస్తామన్నారు. అనంతరం లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ టివి ఆంజనేయులు,ఆర్డీవో ఆనందరావు, మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, పెనుకొండ తాసిల్దార్ స్వాతి, సోమందపల్లి,రొద్దం తహసీల్దార్లు, హౌసింగ్ డిఈ,ఏఈ ఇతర అధికారులు, పెనుకొండ, సోమందపల్లి,రొద్దం మండలాల టిడిపి కన్వీనర్లు ఈశ్వర్ ప్రసాద్,వెంకటేశులు, నరహరి కూటమి నాయకులు మాధవనాయుడు, మాజీ జెడ్పిటిసిలు , బాలాజీ,నారాయణస్వామి చల్లపల్లి రామకృష్ణ,బిజెపి రామకృష్ణ,టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ,జనసేన శ్రీదేవి,కార్యకర్తలు లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన జేసీ ప్రభాకర్ రెడ్డి

**- సుబ్బరాయ సాగర్ గేట్లు మరమ్మత్తు చేయండి - పుట్లూరు ప్రాంత చెరువుకు నీళ్లు ఇవ్వాలని వినతి**



జిల్లా కలెక్టర్ ను కలిసిన తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి,పుట్లూరు ప్రాంత రైతులు

**అనంతపురం, డిసెంబర్ 26, (ప్రభాత వార్త బ్యూరో)**

తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి శుక్రవారం పుట్లూరు మండల రైతులతో జిల్లా కలెక్టర్ ఆనంద్ తో సమావేశం అయ్యారు. సుబ్బరాయ సాగర్ ప్రాజెక్టు గేట్లు మరమ్మతు చేసి పుట్లూరు ప్రాంతంలోని చెరువులకు నీరు వదిలే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. సుబ్బరాజ్ సాగర్ గేట్లు తెచ్చుకోకపోవడంతో 29వ డిస్ట్రిబ్యూటర్ నుంచి బోపేపల్లి చెరువుకి నీరు వదిలినట్లు వారు కలెక్టర్ వివరించారు. గుడ్లూరు మండలంలోని కోమటికుంట్ల చెరువు కు నీళ్లు వదల లేకపోయారని, ద్వారా రైతుల ఇబ్బంది పడుతున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. సుబ్బరాయ సాగర్ గేట్లు మరమ్మత్తు చేయకపోతే పుట్లూరు ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోతారని, గేట్లు మరమ్మతు చేసే విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రైతులు, మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా కోరగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. గేట్ల మరమ్మత్తు విషయంలో తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చినట్లు వాడు తెలియజేశారు.న్యూ ఇయర్ వేడుకలు నిర్వహిస్తాం.. జేసీ ప్రభాకర్ రెడ్డి తాడిపత్రిలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహిస్తున్నాం అని తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా అనంతపురంలో విలేకరులకు తెలియజేశారు. ఈ నెల 30న డిగ్రీ, ఇంటర్ విద్యార్థినులతో న్యూ ఇయర్ వేడుకలు.ఈ నెల 31వ తేదీ మహిళలతో న్యూ ఇయర్ వేడుకలు ఉంటాయి అని,ఈ వేడుకలకు సినీ నటి మాధవీలతను ఆహ్వానిస్తా : తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి తెలిపారు..

# వివాదాస్పదంగా మారిన భూమిలో సాగైన పంట కోతలో ఉద్రిక్తత..!

**-ఆది దేవాలయ భూమంటూ వాదనకు దిగిన జనార్ధనపల్లి సర్పంచ్, అనుచరులు -శాంతిభద్రత సమస్య తలెత్తుతుందంటూ రైతు కుటుంబాన్ని అడ్డుకున్న పోలీసులు-పొలంలోనే పెట్రోల్ పోసుకొని నిప్పటించుకునేందుకు యత్నించిన రైతు కుటుంబం -రాతమూలక హామీ కోరుతూ విడపనకల్లు తహశీల్దార్ కార్యాలయంలో ఆందోళన -విచారణ, రెండు మూడు రోజుల్లో సమస్య పరిష్కారానికి గుంతకల్లు ఆర్డీవో హామీ**





జనార్ధనపల్లి సర్పంచ్, భూమి యజమానుల మధ్య వాగ్వాదం, రైతు కుటుంబాన్ని మద్దతుదారులను అడ్డుకొంటున్న పోలీసులు



పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నిస్తున్న రైతు కుటుంబాన్ని అడ్డుకొంటున్న పోలీసులు

**ఉరవకొండ, డిసెంబరు 26 ప్రభాతవార్త**

ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం జనార్ధనపల్లి గ్రామంలోని వేల్పుమడుగు గ్రామ సర్వే నంబర్‌లోగల ఇటీవలి కాలంలో వివాదాస్పదంగా మారిన భూమిలో సాగైన కంది పంటను కోయడానికి శుక్రవారం భూమి యజమాని అయిన రైతు కుటుంబం యత్నించగా పంట కోతలు జరిగితే శాంతి భద్రతల సమస్య ఉత్పన్నమవుతుందంటూ పోలీసులు రైతు పంట కోతలు చేపట్టకుండా అడ్డుకోవడం ఉద్రిక్తతలకు దారి తీసింది. ఉరవకొండ పట్టణానికి చెందిన రైతు జయకుమార్ వేల్పుమడుగు గ్రామ సర్వే 141లోని 21.05 ఎకరాల భూమిని గత 2023 కొనగోలు చేయగా పట్టాదారు పాసుపుస్తకం కూడా జారీ అయింది. అయితే ఆ భూమి దేవునిమాన్యంభూమి అంటూ జనార్ధనపల్లి సర్పంచ్, తెలుగుదేశం పార్టీకు చెందిన జనార్ధన అతని అనుచరులు తమను భూమిలోకి వెళ్లకుండా అతనే పంటలు సాగు చేసుకొంటూ దౌర్జన్యం చేస్తున్నాడని ఆరోపిస్తూ రైతు కుటుంబం రెవెన్యూ అధికారులతోపాటు కోర్టులను ఆశ్రయించారు. ఈక్రమంలోనే హై కోర్టు తమకు అనుకూలంగా ఉత్తర్వులు వెలువరించిందంటూ భూమి యజమాని అయిన రైతు జయకుమార్, అతని అత్తమామలు కొడికి గోవిందు, రామంజినమ్మ దంపతులు శుక్రవారం ఉదయం మద్దతుదారులైన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతోపాటు కూలీలను వెంటబెట్టుకొని పంట కోత యంత్రంతోపాటు జనార ్ధనపల్లి గ్రామానికి చేరుకోగా తొలుత సర్పంచ్ అతని అనుచరులు అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు వారి మధ్య వాగ్వాదం చోటు చేసుకోగా భూమి యజమానులు భూమిలోకి వెళ్లి కంది పంట కోతలు ప్రారంభించారు. గొడవ జరుగుతోందని సమాచారం అందుకున్న మిగతా 3 లో...

# పోలీసులను అడ్డుపెట్టుకుని భూ వివాదాలు సృష్టించేందుకు సిగ్గు అనిపించడం లేదా

**- మంత్రి కేశవ్ తీరుపై మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి విమర్శలు**



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

**అనంతపురం సిటీ, డిసెంబర్ 26 ప్రభాతవార్త**

అధికారాన్ని అడ్డం పెట్టుకుని పోలీసులు రెవెన్యూ అధికారులను వాడుకుని భూవివాదాలు సృష్టించేందుకు సిగ్గు అనిపించడంలేదా అని మంత్రి పయ్యావుల కేశవ్ తీరుపై మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి మండి పడ్డారు. జిల్లా వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని విడపనకల్లుమండలం వేల్పుడుగుగ్రామంలో వైసిపికీలక నానయకులు లత్తవరం గోవిందు అల్లుడైన జయకుమాఆర్ 141 సర్వే నెంబర్‌లో 21 ఎకరాల భూమిని 2003లో కొనుగోలు చేశారన్నారు. పాస్ బుక్కులతోపాటు అన్ని హక్కులు జయకుమార్ పేరిటే రెవెన్యూ రికార్డుల్లో ఉన్నాయన్నారు. అయితే కేశవ్‌కుటుంబీకులు జయకుమార్‌ను సాగుచేయకుండా అడుగడుగునా అడ్డంకులను సృష్టిస్తున్నారని మండి పడ్డారు. జయకుమార్ తన భూమిలో సాగు చేసిన కందిపంటను కోసేందుకు వెళ్లగా పెద్ద ఎత్తున పోలీసులను పంపించి అతనిని పంటను కోయనీయకుండా అడ్డుకున్నారని ఆయన విమర్శించారు. జిల్లా కోర్టుతోపాటు హై కోర్టులో సైతం టెటస్కో జయకుమార్‌కు అనుకూలంగా ఉన్నప్పటికీ స్థానిక సిఐ మహానంది కోర్టు ఆదేశాలను కూడా లెక్క చేయకుండా ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. పోలీసులు ఉన్నది ప్రజలను రక్షించడానికి మాత్రమేనని గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. అధికారం శాశ్వితంకాదని, ఏకపక్షంగా సిఐ వ్యవహరిస్తే చట్టపరంగా ఇబ్బందులు ఎదుర్కోక దప్పదని ఆయన హెచ్చరించారు. పయ్యావుల కేశవ్ కుటుంబీకులు స్థానిక టీడీపీ నేత జనార్ధన్‌నాయుడుని ముందు పెట్టి భూ వివాదాన్ని సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రానికి మంత్రిగా ఉన్న పయ్యావుల కేశవ్ తన శాఖ పనితీరు 18వ స్థానంలో ఉన్నట్లు సాక్షాత్తు సిఎం ఖండించింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా పయ్యావుల కేశవ్ కుటుంబీకులు గ్రామాలలో చిచ్చురేపు ప్రయత్నాలను మానుకోవాలని ఆయన సూచించారు. విలేకర్ల సలమావేశంలో వైసిపి లీగల్ సెల్ అధ్యక్షులు ఉమాపతి, లీగల్ సెల్ నేతలుల హరినాథ్‌రెడ్డి, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# మారణాయుధాలతో పాటు ముఠాను అరెస్ట్ చేసిన అనంత పోలీసులు





పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ , కంట్రీ మేడ్ పిస్తోళ్లు పరిశీలిస్తున్న ఎస్పీ

**అనంతపురం కలెక్టరేట్ డిసెంబర్ 26 ప్రభాతవార**

5 కంట్రీ మేడ్ ఫిస్టోళ్లు, 7 మ్యాగజైన్ లు, 30 లైవ్ బుల్లెట్లు, 3 ఖాళీ బుల్లెట్ షెల్స్, తల్వార్ లు స్వాధీనం... మధ్యప్రదేశ్ గ్యాంగ్ ను అరెస్టుచేసిన పోలీసులను జిల్లాఎస్పీ అభినందించారు. అనంతపురం నగరంలోని పోలీస్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో అనేక అంశాలను ఆయన వెల్లడించారు. ఇదే సందర్భంగా జనసంచారాలలో అక్రమ మారణాయుధాలతో తిరగడము. అమ్మడం చట్టరీత్యా నేరమని ఇటువంటి వారిని ఎటువంటి పరిస్థితుల్లో సహించేది లేదని తీవ్రంగా ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. అలాగే అరాచకాలకు పాల్పడి అరెస్టయిన ముగ్గురిలో ఇద్దరు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు కాగా ఒకరు అనంతపురం జిల్లా వాసిని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మొరేనా గ్యాలియర్ ప్రాంతాలలో కొనుగోలు చేసి, అనంతపురంలో విక్రయించేందుకు కుట్ర పన్నినట్లు విచారణలో వెల్లడైందన్నారు. అరెస్ట్ అయిన వారిలో మధ్యప్రదేశ్ రాష్ట్రం మొరాన జిల్లా వాసులు రోహిత్ పర్మార్ (24) శివం సింగ్ పరిహార్ (25 ) మరొక నిందితుడు అనంతపురం నగరంలో నివాసము ఉండు నల్లి రాజశేఖర్ రెడ్డి (32 ) వీరు ముగ్గురు కలిసి అక్రమ ఆయుధాలను కొనుగోలు నిలువ మరియు రవాణాలో కీలక పాత్ర పోషిస్తున్నారు.వీరి నుండి 5 కంట్రీ మేడ్ ఫిస్టోళ్లు, 2 మ్యాగజైన్లు, 30 లైవ్ బుల్లెట్లు ,3 ఖాళీ బుల్లెట్ షెల్స్,1 తల్వార్ స్వాధీనం చేసుకున్నామన్నారు.ఈ ఘటనపై అనంతపురం 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది.జిమ్ మిగతా 4 లో...

# దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

## జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్..



దివ్యాంగులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**శ్రీ సత్యసాయి జిల్లా, డిసెంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి నిరంతరం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాలులో దివ్యాంగుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్, డిఆర్వో సూర్యనారాయణ రెడ్డిలు జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి హాజరైన దివ్యాంగుల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివ్యాంగుల వద్దకే స్వయంగా వెళ్లి, వారి సమస్యలను సావధానంగా ఆలకించి, అర్జీలను స్వీకరించారు. ఇందులో కొన్నిటిని అప్పటికప్పుడే మంజూరు చేయగా, మరికొన్నింటిని తదుపరి చర్య నిమిత్తం ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగుల సమస్యలకు సత్వర పరిష్కారం అందించడమే లక్ష్యంగా ఇకపై ప్రతి నెల నాలుగో శుక్రవారం దివ్యాంగుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వీల్ చైర్ అవసరమైన వారికి అప్పటికప్పుడు వీల్ చైర్ అందజేయడం జరిగింది. ఇంటి మంజూరు కోసం అందిన దరఖాస్తులను సంబంధిత ఎంపీడీవో మరియు హౌసింగ్ అధికారులకు ఎండార్స్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పింఛన్లను మంజూరు చేయగానే అర్హులైన అందరికీ పింఛన్లు అందజేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 156 దరఖాస్తులు స్వీకరించగా ఇందులో పెన్షన్లకు 137, వీల్‌చైర్లకు 2, ఇళ్ల స్థలాలకు 5, ఉద్యోగాలకు 7, రూ.15,000 ప్రత్యేక పెన్షన్‌కు 5 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ కార్పొరేషన్ చైర్మన్ జి. నారాయణస్వామి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ జిల్లా సహాయ సంచాలకురాలు అర్చన, స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరికృష్ణ, ఎల్డిఎం రమణ కుమార్, సమాచార శాఖ ఏడి పురుషోత్తం, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, జిఎస్డబ్ల్యూఎస్ అధికారి సుధాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





ప్రత్యేక గ్రీవెన్స్ కు హాజరైన దివ్యాంగులు దృశ్యం , దివ్యాంగుల వద్దకే వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్

02ATP27_02ATP27.qxd 26-12-2025 PM 10:41 Page 1



## మతోన్మాద పాలకవర్గాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తాం

### భారతదేశం లౌకిక రాజ్యంగా పరిగణిస్తాం

### నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి గోపాల్



వందేళ్ల విజయోత్సవ సభ నిర్వహిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 26 ప్రభాతవార్త**

భారతదేశాన్ని మతోన్మాద పాలకవర్గాల నుంచి కాపాడుకొని లౌకిక రాజ్యాం గానే పరిగణిస్తామని భారతావని సిగలో వందేళ్ల ఉద్యమ చరిత్ర సిపిఐ దని, దేశంలో ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద సామాజిక, అభ్యుదయ భావనలు ముందుకు తీసుకు రావడంలో సిపిఐ క్రియాశీలక పాత్ర పోషించిందని, మత ఉన్మాద పాలకవర్గాలకు వ్యతిరేకంగా సిపిఐ శ్రేణులు ఉద్యమించాలని నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి గోపాల్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక టీ సర్కిల్ నందు శుక్రవారం పట్టణ కార్యదర్శి ఓంకార్ యాదవ్ అధ్యక్షతన సిపిఐ 101వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించి, సిపిఐ రూరల్ మండల కార్యదర్శి ఆంజనేయులు బ్రహ్మసముద్రం మండల కార్యదర్శి నాగరాజు నాయక్ పట్టణ సహాయ కార్యదర్శి బుడెన్ తో కలిసి కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో సిపిఐ క్రియాశీలక పాత్ర పోషించిందని, స్వాతంత్రం కోసం వందలాది ప్రాణ త్యాగాలతో పాటు మొదట సంపూర్ణ స్వాతంత్ర తీర్మానం చేసిన ఘనత సిపిఐది అన్నారు. దున్నేవాడికే భూమి నినాదంతో దేశంలో లక్షలాది ఎకరాలు భూమి పేద ప్రజలకు పంచిందన్నారు. రాజభరణాల రద్దు బ్యాంకులో జాతీయకరుణ తోపాటు, ఫ్యూడల్, భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తూనే, కార్మిక వర్గ పక్షపాతిగా అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో వేలాదిమంది మంది బలిదానాలతో పాటు లక్షలాది ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచారు అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం, రాయలసీమకు కృష్ణాజలాలు తరలించాలని అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. జిల్లాలో లక్షలాది ఎకరాలు శివాయి జమ భూ పంపిణీ తో పాటు, ఫ్యాక్షన్ హత్య రాజకీయాలకు వ్యతిరేకంగా అనేక ప్రజాస్వానికి ఉద్యమాలు నిర్వహించిందన్నారు. కానీ నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తోపాటు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య, లౌకిక, సోషలిస్ట్, సామాజిక, రాజ్యాంగ భావనలకు వ్యతిరేకంగా మనుధర్మ శాస్త్రాన్ని ముందుకు తీసుకురావడంతోపాటు సనాతన పేరుతో ఇతర మతాలు క్రింది కులాలపై దాడులు చేయడం దుర్మార్గమన్నారు. సనాతన మనుధర్మ మతోన్మాద భావనలకు వ్యతిరేకంగా పార్టీ శ్రేణులు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి నరసింహులు తిమ్మరాయుడు మండల సహాయ కార్యదర్శి శ్రీనివాసులు నాయక్, హసీనా, ఏఐఎస్ఎఫ్ నాయకులు రజని పవన్,గీతమ్మ,గౌరమ్మ, నీలకంఠ తిమ్మప్ప ఎద్దుల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత ఆధ్వర్యంలో బీమా చెక్కు పంపిణీ

**కంబదూరు, డిసెంబర్26 , ప్రభాతవార్త**

కంబదూరులోని ఆర్థిక అక్షరాస్యత కేంద్రంలో శుక్రవారం బాధిత మహిళకు రూ.2 లక్షల బీమా చెక్కును ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు రాంబాబు, మోహన్ అందజేశారు. అనారోగ్యంతో మృతి చెందిన జంగం మంజునాథ కు సంబంధించిన పీఎం ఎస్ బి వై పథకం కింద ఈ మొత్తాన్ని మంజూరు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన చేయించుకోవాలని, ఇది ఆపద సమయంలో కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.




బాధితురాలికి చెక్కు పంపిణీ చేస్తున్న దృశ్యం

## కనేకల్లులో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

### శరణ ఘోషతో మారుమోగిన పురవీధులు

**కనేకల్లు డిసెంబర్ 26 ప్రభాతవార్త**



అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

కనేకల్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము నందు 36వ గ్రామోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామి వార్షికోత్సవంలో భాగంగా శ్రీ అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తిని ఉదయం 6 గంటలకు మేళ తాళాలతో శ్రీ చిక్కనేశ్వర వడియార్ చెరువు దగ్గరికి ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి వసంత ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పుణ్యాహవచనం నవగ్రహ ఆరాధన ప్రధాన కలిసే స్థాపన పంచామృత సహిత రుద్రాభిషేకం గణపతి నవగ్రహ ప్రధాన హోమాలు పూర్ణాహుతి అన్నదానం నిర్వహించారు. అనంతరం స్వామివారిని బంగారు వ్రతంపై ప్రత్యేకంగా అలంకరించి మేళ తాళాల మధ్య విద్యుత్ దీపాలతో పట్టణ ప్రధాన వీధుల గుండా దిగువగేరి వరకు ఊరేగింపుగా వెళ్లి గ్రామం ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురు స్వాములు తిమ్మప్ప చిక్కన్న నాగప్ప ఆలయ అధ్యక్షులు నాగభూషణం సుబ్రహ్మణ్యం ప్రధాన కార్యదర్శిలు రాపా ప్రకాష్ సుధాకర్ కమిటీ సభ్యులు హోటల్ శివ మల్లికార్జున వంట మాస్టర్ శివ అర్చకులు వినయ్ స్వామి మాలవేసిన స్వాములు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించడమే కరెంటోళ్ల జనబాట లక్ష్యం

### ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్

**శెట్టూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



రైతులు ప్రజలతో మాట్లాడుతన్న విద్యుత్ సిబ్బంది.

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కరెంటోళ్ల జనబాట కార్యక్రమం చేపట్టినట్లు కళ్యాణదుర్గం డివిజన్ ఏపి ఎస్పీడిసియల్ ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ శుక్రవారం తెలిపారు.మండల పరిధిలోని ములకలేడు గ్రామంలో ఈఈ విద్యుత్ సిబ్బంది తో ఇంటింటా పర్యటించారు.విద్యుత్ సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో విద్యుత్ కనెక్షన్ విద్యుత్ భద్రతా ప్రమాదాల నివారణ చర్యలపై క్షుణ్ణంగా గ్రామ స్థాయిలో పరిశీలించమన్నారు.అందులో ప్రజలు తెలిపిన సమస్యలను యుద్ధ ప్రాతిపథకన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.పొలాల వద్ద స్టాటర్లు, ఎర్తింగ్ భద్రత చర్యలపై జాగ్రత్త పాటించాలని రైతులకు ఈఈ సూచించారు.నిరంతరం విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండి నాణ్యమైన విద్యుత్ అందించడమే కరెంటోళ్ల జనబాట ముఖ్య ఉద్దేశ్యామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ వెంకటపతి విద్యుత్ సిబ్బంది రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## రైతు సేవ కేంద్రం తనిఖీ



జాయింట్ కలెక్టర్కు వివరాలు తెలుపుతున్న మండల వ్యవసాయ అధికారి సురేంద్ర

**హిందూపురం టౌన్ డిసెంబర్ 26 ప్రభాతవార్త**

హిందూపురం మండల పరిధిలోని తగ్గళ్ల గ్రామంలో ఉన్న రైతే సేవా కేంద్రాన్ని శుక్రవారం జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యూరియా ఇతర ఎరువుల పంపిణీ నిల్వలు పంట సాగు వివరాలు సమస్యల గురించి రైతులతో చర్చించి వారికి యూరియాను వివిధ పంటల మోతాదు ప్రకారం ఎరువులు వాడాలని అధికంగా వాడడంవలన భూమి నీటికాలుష్యం పెరగడ మేకాకుండా తెగులు ఎక్కువ అవడం జరుగుతాయని రైతులకు సూచించారు. జిల్లాలో ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని రైతులు పంట సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య, హిందూపురం మండలవ్యవసాయఅధికారి సురేంద్రనాయక్, డిప్యూటీ తాసిల్దార్ మైనుద్దీన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అమర్, విస్తరణ అధికారులు పుష్పలత, శంకర్ రెడ్డి, వీఆర్వోలు రైతులు పాల్గొన్నారు.

## న్యాయమిత్ర పథకం అందించండి



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

**హిందూపురం టౌన్ డిసెంబర్ 26 ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జూనియర్ న్యాయవాదులకు న్యాయ మిత్ర పథకాన్ని అందించాలని శుక్రవారం హిందూపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ ప్రకటించిన విధంగా జూనియర్ న్యాయవాదులకు న్యాయమిత్ర పథకం ద్వారా పదివేల రూపాయల ఆర్థిక సాయం అందరికీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వెంటనే ఈ పథకాన్ని అందరికీ వర్తించేలా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఇందాద్, వన్నూరప్ప, బాబావాలి తదితరులు పాల్గొన్నారు.

## కంబదూరులో కరెంటోళ్ల జనబాట

**కంబదూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త**



రైతులను అడిగి సమస్యలను తెలుసుకుంటున్న అధికారులు

కంబదూరులోని ఓబగానిపల్లి గ్రామంలో శుక్రవారం కరెంటోళ్ల జనబాట కార్యక్రమాన్ని కళ్యాణదుర్గం రూరల్ సబ్ డివిజన్ ట్రాన్స్ కో ఏడీ సోమశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పడిపోయినవిద్యుత్ స్తంభాలు, పండ్ల తోటల మధ్యలో ఉన్న 11 కేవి విద్యుత్ స్తంభాలను తొలగించాలని గ్రామస్థులు కోరారు. ఇంకా ఏమైనా విద్యుత్ సమస్యలుఉన్నా తమదృష్టికి తీసుకురావాలని ఏడీ సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు విద్యుత్శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతాం

### -సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్

**గుంతకల్లు, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నాయకులు

పేదలు, కర్షకులు, కార్మికుల సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తామని సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎన్.కొట్టాల గ్రామంలో సిపిఐ పార్టీ 101వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం నుండి ప్రజాస్వామ్య హక్కుల కోసం సిపిఐ నిరంతర ఉద్యమాలు చేస్తూ వస్తోందన్నారు. శతాబ్ద కాలం పోరాట చరిత్రను యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేకవిధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధంకావాలని ఆయనపిలుపునిచ్చారు. అంతకుముందు పార్టీ సీనియర్ నాయకులు ఉమర్బాషా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచి, కేక్కట్చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులుయాదవ్, మండల కమిటీ సభ్యులు సయ్యద్బాషా, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన కోర్టు కాంప్లెక్స్ నిర్మాణాలకు స్థల పరిశీలన

**గుత్తి, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



పభుత్వ స్థలాలను పరిశీలిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో హై కోర్టు ఆదేశాల మేరకు నూతనంగా కోర్టు కాంప్లెక్స్ నిర్మాణాలకు శుక్రవారం ఏడిజె సాదుబాబు ఆధ్వర్యంలో పలు స్థలాలను పరిశీలించారు. నూతనంగా అదనపు జిల్లా కోర్టు, సీనియర్ సివిల్ సెషన్స్ కోర్టు, జెఎఫ్సిఎం కోర్టు నిర్మాణాలతో పాటుగా, క్వార్టర్స్ నిర్మాణాలను 5 ఎకరాల్లో వాటిని నిర్మించేందుకు దాదాపు 32 కోట్ల రూపాయల నిధులు కేటాయించారు. దీంతో ప్రభుత్వ స్థలాలను ఏడీజేతో పాటు సీనియర్ సివిల్ జడ్జి కాశీవిశ్వనాథచారి పరిశీలించారు. ఈ సందర్భంగా గుంతకల్లు రోడ్డులోని సర్వే నెంబర్ 705, కర్నూల్ రోడ్డులోని సర్వే నెంబర్ 549లో స్థలాలను వారు పరిశీలించారు. నూతన కోర్టు కాంప్లెక్స్ నిర్మాణాలకు అనువైన స్థలం కోసం వారు ఆయా స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ పుణ్యవతి, ఏజీపీ ఫక్రుబాష, మండల సర్వేయర్ మారెన్న, కోర్టు టైపిస్ట్ సాదిక్బాష, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ట్రైనింగ్ ఇచ్చి కుట్టు మిషన్లు ఇవ్వలేదు..

### - ఫిర్యాదు చేసిన మహిళలు - మున్సిపాలిటీలో స్పెషల్ గ్రీవెన్స్



వినతిపత్రం ఇస్తున్న మహిళలు

**హిందూపురం డిసెంబర్ 26 ప్రభాతవార్త**

రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో అట్టహాసంగా హిందూపురంలో మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించినప్పటికీ ఇప్పటివరకు కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లు ఇవ్వలేదని లబ్ధిదారులు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెల నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో స్పెషల్ గ్రీవెన్స్ డే ఏర్పాటు చేసి ప్రజల నుంచి సమస్యల పరిష్కారానికి అర్జీలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇచ్చిన క్రమంలో హిందూపురంలో శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో స్పెషల్ గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కార్యదర్శులు శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ హాజరయ్యారు. వివిధ సమస్యలపై మొత్తం 54 అర్జీలు వచ్చినట్టు మున్సిపల్ అధికారులు తెలిపారు. సూగూరు, గుడ్డం మొదలగు 10 ప్రాంతాల్లో ఆరు నెలల కిందట పట్టణంలో మొత్తం 1500 మంది మహిళలకు ఉపాధి కల్పించేందుకు కుట్టుమిషన్లలో శిక్షణ ఇచ్చారు. మూడు నెల ల శిక్షణ ముగిసిన తర్వాత కూడా ఇంతవరకు కుట్టు మిషన్లను ఇవ్వలేదు. శిక్షణ ఇచ్చిన వారికి వేతనం కూడా ఇవ్వలేదు. ఈ విషయాన్ని మహిళలు ఫిర్యాదు చేయగా ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని చైర్మన్, ఎమ్మెల్యే కార్యదర్శులు హామీ ఇచ్చారు. బడ్జెట్ దీనికోసం ఇంకా విడుదల చేయనందున రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ కూడా కుట్టుమిషన్లను ఇంకా ఇవ్వలేదని త్వరలో వస్తాయని వారు హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇండ్లు వద్దు ఇంటి స్థలాలు ఇవ్వాలని అడిగి తీసుకున్నారు ఈ లబ్ధిదారులు మరల మనసు మార్చుకుని ఇంటి స్థలాలు వెనక్కి ఇస్తాము టిడ్కో ఇండ్లు కావాలని కొందరు మరల ఈరోజు వినతిపత్రం ఇవ్వడం విశేషం. కమిషనర్ మల్లికార్జున స్పందిస్తూ దీనిపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని చెప్పారు. పలుచోట్ల రోడ్లు, డ్రైనేజీలు కావాలని ప్రజలు విన్నవించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రమోహన్ యాదవ్ టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ వార్డ్ ఇన్చార్జిలు, రెవెన్యూ, విద్యుత్, టౌన్ ప్లానింగ్, శానిటరీ, సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## సుధాకర్రెడ్డి, నరేష్లను సన్మానించిన...తెలుగు తమ్ముళ్లు

**గోరంట్ల, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



పదవి పొందిన నేతలను సత్కరిస్తున్న టిడిపి నాయకులు.

రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ సహకారంతో తెలుగుదేశం పార్టీ జిల్లా హిందూపురం పార్లమెంటు ఉపాధ్యక్షుడు కమ్మవారిపల్లి సుధాకర్రెడ్డి, జిల్లా కార్యదర్శిగా నూతనంగా నియమితులైన పులేరు మాజీ సర్పంచు జి. నరేష్ కుమార్ లను మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం శాలువాలు, పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మండలంలోని కమ్మవారిపల్లి గ్రామంలోని జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్రెడ్డి నివాసంలో గిరిధర్గౌడ్, అజంతుల్లా, జిల్లా ఎస్సి, ఎస్టి మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమాశంకర్, వార్డు మెంబర్ లక్ష్మి నాగరాజు, జయరాం, మునిస్వామి తదితరులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కార్యదర్శిగా ఎంపికైన జీనం నరేష్కు ఆయన స్వగ్రామమైన జీనామాండ్లపల్లి గ్రామంలో శుక్రవారం నాయకులు గిరిధర్గౌడ్, అజంతుల్లా, జిల్లా ఎస్సి, ఎస్టి మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమాశంకర్, వార్డు మెంబర్ లక్ష్మి నాగరాజు, జయరాం, సింగిల్ విండో డైరెక్టర్ నబీరసూల్, మేదర శంకరప్ప, హేమసుందర్రెడ్డి, శ్రీనివాస్సింగ్, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీర్బల్లు ధర్మం త్యాగం .. నేటి యువతకు ఆదర్శం.

### - కేజీబీవీలో ఘనంగా వీర్ బల్ దివాస్ - జిసిడిఓ అనిత




వీర్ బల్ వారి త్యాగం ధైర్య సాహసాలను విద్యార్థులకు వివరిస్తున్న జిసిడిఓ అనిత

**కొత్తచెరువు డిసెంబర్ 26 ప్రభాతవార్త**

సత్యం ధర్మం కోసం ప్రాణ త్యాగం చేసిన వీర్ బల్ నేటి తరానికి ఆదర్శంగా నిలవాలని జి సి డి ఓ అనిత తెలిపారు శుక్రవారం పుట్టపర్తి రూరల్ పరిధిలో కేజీబీవీ లో ప్రిన్సిపల్ సుప్రజా ఆధ్వర్యంలో వీర్ బల్ దివాస్ ను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వీర బ ల్ దివాస్ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యక్ష ప్రసారాన్ని కేజీబీవీ విద్యార్థులకు ఐఫ్ ప్యానెల్ ద్వారా వినిపించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిసిడిఓ అనిత విచ్చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిక్కు మతంలో 10 వ గురువు గురు గోవింద్ సింగ్ జీ నలుగురు కుమారులు గురు గోవింద్ సింగ్ జి సాహిబ్జ, ద లైన్ బాబా జోరావర్ సింగ్, బాబా పతే హ్ సింగ్,,లు అత్యంత చిన్న వయసులోనే మొగల్ పాలకులు చేసిన అమానుష వత్తిళ్లను ధిక్కరించి వీర బాలల త్యాగం ఒక చారిత్రాత్మకం అన్నారు, వారి త్యాగాన్ని గౌరవించడానికి ప్రతి సంవత్సరం డిసెంబర్ 26వ తేదీన జరుపుకునే ఒకరోజు వీరి ధైర్య సాహసాలు నిజాయితీని స్ఫూర్తిగా తీసుకుంటూ భారత ప్రభుత్వం 2022లోనే దీనిని జాతీయ దినోత్సవంగా ప్రకటించిన అన్నారు ఈ కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు

## సుంకులమ్మకు చలవ పూజలు

**వజ్రకరూరు డిసెంబర్ 26 ప్రభాతవార్త**



విశేష పూజలు అందుకున్న సుంకులమ్మ దేవి

మండలంలోని తట్రకల్లు గ్రామంలో శుక్రవారం చలవ పూజలు నిర్వహించారు. అర్చకులు రాఘవేంద్ర, మల్లికార్జునలు ఉదయానే అమ్మవారికి అభిషేక అర్చనలు చేశారు. ప్రతి సంవత్సరం పుష్యమాసంలో గ్రామ దేవతలకు జంతు బలి ఇచ్చి గ్రామంలో ఎటువంటి అంటూ రోగాలు ప్రబలకుండా గ్రామం సుభిక్షంగా ఉండాలని పూజలు నిర్వహించడం సాధారణం. తట్రకల్లు గ్రామంలో మాత్రం జంతుబలిని నిర్వహించరు. గ్రామంలో ప్రధాన దైవంగా భద్రకాళి సమేత వీరభద్రుడు ఉన్నందున ఇక్కడ జంతు బలులు నిషేధం. గ్రామ దేవత అనుగ్రహం తమ మీద ఉండాలంటూ గ్రామస్తులందరూ కుండలను అందంగా అలంకరించి అందులో శాకన్నం,పెరగన్నం, కల్లు ను భక్తితో సమర్పించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## యుటిఎఫ్ 2026డైరీ, క్యాలెండర్స్ ను ఆవిష్కరించిన మంత్రి సవితమ్మ



యుటిఎఫ్ క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న మంత్రి సవిత

**పెనుకొండ డిసెంబర్ 26 (ప్రభాతవార్త)**

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శ్రీసత్యసాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 2026 నూతన సంవత్సర డైరీ, వాల్ క్యాలెండర్ , స్టిక్కర్ క్యాలెండర్లును బిసి సంక్షేమ,చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆవిష్కరించారు. మంత్రి నివాసం వద్ద యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, గౌరవాధ్యక్షులు భూతన్న, సహాధ్యక్షులు జిహెచ్బాబు,కోశాధికారి డి.శ్రీనివాసులు,సీనియర్ యుటిఎఫ్ నాయకులు ఈ. నారాయణస్వామి లు కలసి సంయుక్తంగా ఆవిష్కరణ గావించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కార విషయాలే కాకుండా,సామజిక దృక్పథంతో సమాజ సేవలో ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ ఉంటుందని, అందులో భాగంగా కరోనా సమయంలో ప్రజలకు ఆహార వస్తువులు అందజేయం, వెంటిలేషన్ సౌకర్యాలు కల్పించడం, ఎస్ ఎస్ సి విద్యార్థులకు మోడల్ పేపర్స్ అందించడం,రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం అనేవి అభినందనీయం అని అన్నారు. ఈ సందర్భంగా తమ సమస్యలను విద్యాశాఖమంత్రి లోకేష్నాయుడు దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలలో ముఖ్యంగా బోధ నేతర పనులను ఉపాధ్యాయుల మీద వేయడం వల్ల విద్యబోధన చేయడానికి ఇబ్బందిగా తయారవుతుందని, వందరోజుల ప్లాన్ వల్ల విద్యార్థుల ఉపాధ్యాయులు మీద ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు ఈ విషయాలు మంత్రి లోకేష్ నాయుడు దృష్టికి తీసుకువెళ్లాలని మంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్..

### భూ సమస్య దరఖాస్తులపై నిర్లక్ష్యం వద్దు-కలెక్టర్

**ధర్మవరం రూరల్ డిసెంబర్ 26 ప్రభాతవార్త**



మూమెంట్ రిజిస్టర్ ని పరిశీలిస్తున్న కలెక్టర్

భూ సమస్యలు దరఖాస్తుల నిర్లక్ష్యం చేయకుండా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ధర్మవరం పట్టణంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈవీఎం గోడౌన్ తనిఖీ చేశారు. అంతరం తసిల్దార్ కార్యాలయం, పోతుకుంట సచివాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయానికి వచ్చే ప్రజలకు నిర్లక్ష్యం లేకుండా సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని సచివాలయ సిబ్బందికి తెలిపారు. అనంతరం సిబ్బంది హాజరుపట్టిక, ఉద్యోగుల మూమెంట్రిజిస్టర్, వివిధపథకాలకు సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించారు. సచివాలయ సిబ్బంది ప్రజల కు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ప్రతి సోమవారము జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎప్పటికప్పుడు ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు. రెవెన్యూ డివిజన్ ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపే బాధ్యత అధికారుల దేనని, అందుకు సిబ్బంది కూడా తప్పనిసరిగా సహకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.రెవెన్యూ సేవలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువుల్లోనే అన్ని పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, డివిజనల్ పరిపాలన అధికారి కృత్తిజన్ కుప్రా, ఎమ్మార్వో సురేష్ బాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఆధునిక సాంకేతికత

### జనవరి 1 నుంచి జిల్లా వ్యాప్తంగా డ్రోన్ పెట్రోలింగ్ జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్

**పుట్టపర్తి, డిసెంబర్ 26, ప్రభాతవార్త**



డ్రోన్ సెట్లను పంపిణీ చేస్తున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

శాంతి భద్రతల పరిరక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని ఎస్పీ చాంబర్లో రూ. సుమారు రూ 24, లక్షల విలువైన రెండు నైట్ విజన్ డ్రోన్లు, మూడు డే విజన్ డ్రోన్లను పుట్టపర్తి, హిందూపురం, మడకశిర, పుట్టపర్తి అర్బన్, పుట్టపర్తి రూరల్, నల్లమాడ సర్కిల్ పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ అందజేశారు. ఈసందర్భంగా జిల్లాఎస్పీ మాట్లాడుతూ, కొత్త సంవత్సరాన్ని పురస్కరిం చుకొని జనవరి 1వ తేదీ నుంచి శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా డ్రోన్ల ద్వారా పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు తెలియజేశారు. డ్రోన్లు నేరాల అరికట్టడంలో, శాంతిభద్రతల పరిరక్షణలో ఎంతోఉపయోగకరంగా ఉంటా యన్నారు. జిల్లాలో సీసీ కెమెరాలతో పాటు నైట్ విజన్, డే విజన్ డ్రోన్లను వినియోగించడం వల్ల నేరాలను నియంత్రించడంతో పాటు, నేరాలు జరిగినప్పుడు దృశ్యాలు రికార్డు కావడం ద్వారా నిందితులను త్వరగా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే హిందూపురం, మడకశిర, కదిరి ధర్మవరం, పెనుగొండ ప్రాంతాల్లో నైట్ విజన్ డ్రోన్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. కొత్త సంవత్సరం నుంచి పగటిపూటతో పాటు రాత్రి వేళల్లో కూడా డ్రోన్ పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సిబ్బంది కొరత ఉన్న ప్రాంతాల్లో ఈ డ్రోన్లు మరింత ప్రభావవంతంగా పనిచేస్తాయని తెలిపారు. చోరీలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గంజాయి వినియోగం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు డ్రోన్ల ద్వారా నిఘా కొనసాగిస్తామని తెలిపారు. వైకుంఠ ఏకాదశికి బందోబస్తు ఈనెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రముఖ వైష్ణవ ఆలయాల వద్ద భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ వ్యక్తులు నిర్మించిన ఆలయాల జాబితాను సిద్ధం చేసి, అక్కడ సీసీ కెమెరాల ద్వారా భక్తుల రద్దీని పర్యవేక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రజలు కూడా తమ ఇళ్ల వద్ద, వ్యాపార సంస్థల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి, హిందూపురం డిఎస్పీలు విజయకుమార్, కేవీ మహేష్, సీఐలు, ఇస్మాయిల్ ,శివాంజనేయులు, నరేందర్ రెడ్డి, సురేష్, సుబ్రహ్మణ్యం, కరీం, ఐటీ కోర్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

04ATP26_04ATP26.qxd 26-12-2025 PM 11:22 Page 1



## మహిళలు పిల్లల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### - అంగన్వాడీ కార్యకర్తలకలు 5జి మొబైల్స్ పంపిణీ - శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



5జి మొబైల్స్‌ను అందజేస్తున్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



అంగన్‌వాడీ కార్యకర్తలతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, డిసెంబర్ 26 ప్రభాతవార్త

డిజిటల్ పాలనతో సేవల్లో వేగం, మహిళలు, పిల్లల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ 5జి మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడి ద్వారా అందించే పౌష్టికాహారం, గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు సంబంధించిన సేవలు లబ్దిదారులకు వేగంగా ఆటంకం లేకుండా అందాలని ప్రభుత్వం 5జి మొబైల్స్‌ను అంగన్వాడీ కార్య కర్తలకు అందజేస్తోందన్నారు. ఇకపై లబ్దిదారుల వివరాలు, సేవల అప్డేట్ వేగంగా జరగనున్నాయని, ఈ డిజిటల్ సదుపాయాలను అంగన్వాడి కార్య కర్తలు పూర్తి స్థాయిలో వినియోగించి ప్రజలకు చేసే సేవల నాణ్యత పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేసి సంబరంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓలు చల్లా లలిత, భారతి, సూపర్‌వైజర్లు అంగన్వాడి కార్య కర్తలు పాల్గొన్నారు.

## రెండు వర్గాల మధ్య సయోధ్య కుదిర్చిన కడప టిడిపి నేత, పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



ఇరువర్గాలను రాజీ చేస్తున్న టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

అనంతపురం, డిసెంబర్ 26, (ప్రభాతవార్త బ్యూరో)

టిడిపి యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు , కడప నేత శ్రీనివాస రెడ్డి సయోధ్యతో కడప దర్గా సజ్జదే నషీన్, ముతువల్లి ఆరిఫ్, రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు కే.యం షకీల్ షఫీ మధ్య ఉన్న వివాదాలు శుక్రవారం హైదరాబాద్ లోని శ్రీ వాసు గారి ఆఫీసులో పరిష్కరించారు. ఇరువర్గాలకు రాజీ చేయడంలో భాగంగా కడప పట్టణ టిడిపి కన్వీనర్ శ్రీ మన్సూర్ , పెనుగొండ హజరత్ బాబా ఫక్రుద్దీన్ దర్గా సజ్జదే నషీన్ శ్రీ తాజ్ బాబా , కదిరి కుటాగుల దర్గా పీఠాధిపతి శ్రీ ఉబేదుల్లా , ప్రముఖ వ్యాపారవేత్త కేం.యం జునేద్ కృషితో గత రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న ఉత్కంఠ వివాదాన్ని పరిష్కా రం మార్గం శుభమనం అయి ంది. రెండు వర్గాలను రాజీ చేసినం దున శ్రీ శ్రీనివాస రెడ్డి ( వాసు ) ను రాష్ట్రంలోని ము స్లిం మత పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. ఇదే రీతిలో రాష్ట్రంలో అనేక మసీదులు ,దర్గాల మధ్య ఉన్న వర్గ పోరాటాలను పరిష్కరింప చేస్తే ఎంతో బాగుంటుందని పలువురు మత పెద్దలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పేదలకు ఆపద సమయంలో అండగా కూటమి ప్రభుత్వం

### - ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



సమస్యలపై ప్రజల నుంచి వినతి పత్రా లు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, డిసెంబర్ 26 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పంపిణీ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 33 మంది లబ్ధిదారులకు రూ. 19,55,401/ విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేద ప్రజలకు ఆపద సమయంలో ప్రభుత్వం అండగా నిలవడమే సీఎం రిలీఫ్ ఫండ్ ఉద్దేశమని తెలిపారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయక త్వం లో కూటమి ప్రభుత్వం ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకొని వెంటనే సహాయం అందజేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని, శింగనమల నియో జకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్పష్టం చేశారు.

**ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ :** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన వివిధ సమస్యలపై అర్జీలను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్వీకరించారు. ముఖ్యంగా గ్రామాల్లోని రెవెన్యూ సమస్యలు, పింఛన్లు, హౌసింగ్, విద్యుత్, తదితర అంశాలపై ప్రజల నుండి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీకి అర్జీలను అందజేశారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను సంబంధించిన శాఖ అధికారులు వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ సభ్యులు దేగల కృష్ణమూర్తి. శింగనమల టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు, ఉల్లికల్లు రంగారెడ్డి, సలకం చెరువు రాఘవరెడ్డి. మాజీ ఎంపీపీ లక్ష్మిదేవిమ్మ. నాగలింగం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివ్యాంగుల కోఆపరేటివ్ బ్యాంక్ ప్రారంభోత్సవం

### వికలాంగులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి విశాల ఫెర్రర్



మాట్లాడుతున్న విశాల ఫెర్రర్

నార్పల డిసెంబర్ 26, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక ఆర్డిటి ఆఫీస్ సమీపము నందు నవచైతన్య దివ్యాంగుల కోఆపరేటివ్ బ్యాంక్ ప్రారంభోత్సవానికి శుక్రవారం ముఖ్యఅతిథిగా విశాల ఫెర్రర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నార్పల ,ఎల్లనూరు, పుట్లూరు తాడిపత్రి, యాడికి, పెద్ద పప్పురు మండలంలో వికలాంగుల అందరూ కలిసి నార్పలలో సొసైటీ గా ఏర్పాటు చేసుకున్నారు. వికలాంగుల సంఘాల్లో ఉన్న ప్రజలు వాటాల రూపంలో ఒక్కొక్కరు 10000 రూపాయలు జమచేసి 450 మంది వికలాంగులు 45 లక్షల రూపాయలతో ఈ సొసైటీని రుణాల రూపంలో ఉపయోగించుకుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ బ్యాంకుకు వికలాంగుల నాయకుల నుండి 15 మందిని బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ గా ఎన్నుకున్నరన్నారు. ఆ డైరెక్టర్ ద్వారా ఈ బ్యాంకు ముందుకు నడపడం జరుగుతుందన్నారు. ఈ బ్యాంకును ఆంధ్ర ప్రదేశ్ ఎంఎసిఎస్ ఆక్ట్ ప్రకారం రిజిస్టర్ చేయించామన్నారు. వికలాంగులు ఆర్థికంగా ఎదగడానికి అలాగే ఇతరుల మీద ఆధారపడకుండా ఆర్థికంగా ఎదుగుదల కోసం ఎలాంటి కార్యక్రమాలైనా ఇందులో ఉపయోగిం చుకుం టారు. ముఖ్యంగా పిల్లల చదు వుకొరకు, ఆరోగ్యాల కొరకు, వ్యవసాయం కొరకు, వ్యాపారా లలో లోన్స్ పొంది తిరిగి 1:30 వడ్డీతో నెల ల వారీగా రిపైమెంట్ చేస్తారు. ఆ విధంగా వచ్చిన ఆదాయం తిరిగి బ్యాంకులో చేరిన వికలాంగులం దరూ పంచు కుంటారు. విక లాం గులు ఇలాంటి అవసరం వచ్చిన ఒకరికొ కరు తోడుగా ఉండి అభివృద్ధి చెందాలని నవ చైతన్య దివ్యాంగుల బ్యాంక్ ఏర్పాటు చేసుకోవడం జరిగి ందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి డైరెక్టర్లు రఫిక్, నిరంజన్, లక్ష్మణరావు, ఎస్టిఎల్ కృష్ణయ్య, ఎటి యల్ రామాంజనేయులు, గ్రూప్ అగ్రనేజ ర్స్ శ్రీనివాసులు, బాలనారాయణ, నాగరాజు, బ్యాంక్ అధ్యక్షులు రంగనాథ్, అమీర్,గంగా నాయుడు మరియు హరిప్రియ, కుమారి,అరుణమ్మ వికలాంగులు పాల్గొనడం జరిగింది.

## అభివృద్ధి పథంలో రాయదుర్గం దూసుకెళ్లేలా చేస్తాం

### రూ.56.50లక్షల సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం డిసెంబర్ 26 ప్రభాతవార్త

రాబోయే మూడున్నర యేళ్లలో రాయదుర్గంలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. రూ.56.50 లక్షల వ్యయంతో పట్టణంలో మారెమ్మ గుడి, దుగ్గిలమ్మ గుడి వద్ద నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శుక్రవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పురాతన ప్రాసస్థత కలిగిన ఈ రెండు ప్రధానమైన రోడ్ల పనులకు భూమి పూజ చేసుకోవడం శుభ సూచికమన్నారు. మారెమ్మ దేవత, దుగ్గిలమ్మ తల్లి ఆశీస్సులతో మరున్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. ఇప్పటికే దాదాపు రూ.నాలుగు కోట్ల విలువైన పనులు చేపట్టడం జరిగిందన్నారు.

ఈ ఆర్థిక సంవత్సరంలోనే మరో రూ.మూడు కోట్ల నిధులతో మురికి కాలువలు, సిసి రోడ్లు నిర్మిస్తామన్నారు. అమృత్ పథకం కింద రూ.78 కోట్లతో తాగునీటి వ్యవస్థను విస్తరిస్థామన్నారు. శివారు కాలనీలైన బిటిపి లేఅవుట్, గౌడ లేఅవుట్, మల్లాపురం లేఅవుట్ లాంటి శివారు ప్రాంతాలకు రక్షిత మంచినీటిని ఇచ్చే కార్యక్రమం చేపడతామన్నారు. త్వరలోనే ఆపనులు కూడా ప్రారంభం చేస్తామన్నారు. వీటితో పాటు మరో రూ.23 కోట్ల ప్రత్యేక నిధులను ఇవ్వడానికి మంత్రి నారాయణ అంగీకరిం చారన్నారు. ఆర్థికంగా రాష్ట్రం చాలా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రాయదుర్గం విషయంలో ముఖ్యమంత్రి, మంత్రి నారాయణ నిధులు ఇస్తూ మనల్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. రాబోయే మూడున్నర కాలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. రెండేళ్ల ముగిసే లోపల 100 కోట్ల రూపాయల పనులను ప్రారంభం చేసిన వాళ్లమవుతామన్నారు. రానున్న కాలంలో అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ పేరుతో మరిన్ని కేంద్ర ప్రభుత్వ నిధులు తీసు కురాబోతున్నామని తెలియ జేశారు. అవకాశ మున్న చోటల్లా నిధులను సమీకరి స్తూ... రాయ దుర్గం పట్టణ ప్రజలు తనపై పెట్టుకొన్న నమ్మకం, విశ్వాసాన్ని నిలబెట్టుకోవడానికి శక్తివంచన లేకు ండా కృషి చేస్తానన్నారు. తాము ఎన్నుకొన్న ఎమ్మెల్యే రాయదుర్గం పట్టణంలో అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, సౌకర్యాల మెరుగుదలకు కృషి చేశాడనే భావన, సంతృప్తిని పట్టణవాసులు పొందే విధంగా వ్యవహరి స్తానని కాలవ విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, మాజీ డైరెక్టర్నటకశాల హను మంతు, క్లస్టర్ ఇంఛార్జి ఇనాయత్, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గాజుల వెంకటేశులు, పైతోట రామంజి, కరెన్న, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇన్ ఛార్జి మంత్రిని కలిసిన అనంతపురం జిల్లా టీడీపీ నూతన అధ్యక్షుడు

### - కమిటీ సభ్యులతో కలసి కర్నూలుకు వెళ్లిన పూల నాగరాజు - పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించిన ఇన్ ఛార్జి మంత్రి - పార్టీ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి భరత్



ఇన్‌చార్జ్ మంత్రి టిజె భరత్‌నున సన్మానిస్తున్న టిడిపి నేతలు

అనంతపురం, డిసెంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడు పూల నాగరాజు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి టీజీ భరత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, జిల్లా మీడియా కో ఆర్డినేటర్ దబ్బర కుమార స్వామి, ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, టిడిపి వాల్మీకి, బోయ సాధికార సమితి రాష్ట్ర సభ్యుడు మణిరవి వాల్మీకి ఇతర సభ్యులతో కలిసి కర్నూలుకు వెళ్లారు. అక్కడ ఇన్ ఛార్జి మంత్రి టీజీ భరత్‌తో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. అధ్యక్షుడు ఇతర సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షురాలు కృష్ణమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్‌లు అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు నాగరాజుకు, ఇతర కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో పార్టీ బలోపేతం కోసం పని చేయాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ఎమ్మెల్యేలు ఇతర నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకోవాలన్నారు. ఎక్కడ సమస్య ఉన్నా వారితో చర్చించి పరిష్కరించాలన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. త్వరలోనే ఇన్ ఛార్జి మంత్రితో కలిసి అనంతపురంలో సమావేశం నిర్వహిస్తామని అందరి సహకారంతో పార్టీ ముందుకు తీసుకెళ్తామని అధ్యక్షుడు పూల నాగరాజు తెలిపారు.

## శాంతి భద్రత విషయంలో రాజీ పడొద్దు - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



ఎమ్మెల్యే ని కలిసిన పోలీస్ అధికారులు

పుట్టపర్తి టౌన్ డిసెంబర్ 26 ప్రభాతవార్త

శాంతి భద్రత విషయంలో ఎక్కడ రాజీ పడవద్దని అత్యంత కఠినంగా వ్యవహరించాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తి సబ్ డివిజనల్ పోలీస్ అధికారులకు సూచించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ సబ్ డివిజనల్ పోలీస్ అధికారులతో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి శాంతి భద్రతలపై పుట్టపర్తి డి.ఎస్.పి విజయ్ కుమార్, నల్లమాడ సిఐ శ్రీనివాసులు, పుట్టపర్తి రూరల్ సీఐ సురేష్, ఆమడగూరు మండల ఎస్ ఐ గోపాల్ కృష్ణ, పుట్టపర్తి రూరల్ ఎస్సై క్రాంతి లతో సమీక్ష నిర్వహించారు. అంతకుముందు కొత్తగా బాధ్యతలు తీసుకున్న నల్లమాడ సిఐ శ్రీనివాసులు,పుట్టపర్తి రూరల్ క్రాంతి, అమడగూరు ఎస్సై గోపికృష్ణ లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డినీ,మాజీ మంత్రిని మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రజలకు నమ్మకం కలిగేలా క్షేత్రస్థాయిలో పోలీసు అధికారులు పనిచేయాలని సూచించారు. అటు ప్రభుత్వానికి ఇటు ఎమ్మెల్యేలకు మంచి పేరు రావాలంటే పోలీస్ అధికారులపై ఎంతో బాధ్యత ఉందన్నారు. నియోజక వర్గంలో ప్రజలు ప్రశాం త వాతావరణంలో జీవించేలా పోలీస్ శాఖ పనిచేయాలని సూచించారు. నియోజకవర్గం లోనీ గ్రామాల్లో ఎక్కడ ఫ్యాక్ష నిజం రౌడీయి జం మహిళలపై, బాలి కలపై అఘాయి త్యాలకు తావు లేకుండా అత్యంత కఠినంగా పోలీస్ శాఖ పనిచేయాలని సూచించారు. నియోజకవర్గంలో ఎక్కడ జూదం ,మట్కా ,వ్యభిచా రం, క్రికెట్ బ్యాటింగ్, ఆన్ లైన్ బెట్టింగ్ , సైబర్ నేరాలు పూర్తిగా కట్టడి చేయాలని పోలీస్ శాఖకు సూచించారు. రాత్రి వేళలో పోలీస్ గస్తీ నిర్వహించి దొంగత నాలు లేకుండా చూడాలని తెలిపారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్లకు సమస్యలపై వచ్చిన ప్రజలకు తక్షణం సమస్య పరిష్కారానికి పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీసులంటే ప్రజలకు నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలని కోరారు.

## సుబ్బరాయునిశష్టి సందర్భంగా పూజల్లో పాల్గొన్న టిడిపి నేతలు





స్వామివారి పూజల్లో పాల్గొన్న అనంతపురం టిడిపి జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి

అనంతపురం, డిసెంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో

శ్రీసుబ్బరాయని శష్టి పండుగను పురస్కరించుకుని పంపనూరులోని ప్రసిద్ధ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయంలో స్వామి, అమ్మవార్లకుల అభిషేకాలు, అర్చనలు నిర్వహించి కళ్యాణోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అనంతపురం జిల్లా నూతన అధ్యక్షుడు పూల నాగరా జు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరిలు పాల్గొనా న్నరు. అనంతరం వారిని టీ డీపీ నాయకులు కమ్మూరు నాగరాజు తదితరులు ఘనంగా సన్మానించారు.

## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన ఏపి హైకోర్టు జడ్జి



జడ్జి దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

లేపాక్షి, డిసెంబర్ 26 ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీదుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయాన్ని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి కిరణ్మయి మాండవా కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఆలయ ఈఓ నరసింహామూర్తి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహాశర్మ, శ్రీనివాస్‌కుమార్‌లు జడ్జి దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని ఏడు పడగల నాగేంద్రుడు, అసంపూర్తి కళ్యాణమండపం, లతా మండపంలోని లేపాక్షి డిజైన్లు, పంచలింగాలు, నాట్యమండపంలోని శిల్పాలు, పైకప్పుకు వేసిన తైలవర్ణ చిత్రాలు, వేలాడే స్తంభం చరిత్రను తెలుసుకున్నారు. అనంతరం వీరభద్రస్వామి, దుర్గాదేవికి హైకోర్టు జడ్జి దంపతులు విశేషంగా పూజలు నిర్వహించారు. అనంతరం లేపాక్షి తహశీల్దార్ సౌజన్య లక్ష్మి, ఈఓ నరసింహామూర్తి, తదితరులు జడ్జి దంపతులను ఘనంగా సత్కరించి మెమొంటో అందజేశారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయండి : ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 26, ప్రభాతవార్త

ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. సత్య సాయి జిల్లా పుట్ట పర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్ర మంలో ఎంఎల్ఏ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేయాలని సూచించారు. ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి అర్జీకి తగిన పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలను కార్యాలయం చుట్టూ అనవసరంగా తిప్పు కోవద్దని సూచించారు. ఒక గ్రీవెన్స్‌కు వచ్చిన అర్జీ మళ్లీ గ్రీవెన్స్‌లో రాకూడదని తెలిపారు. రెవిన్యూ సమస్యలపై ఎక్కువ అర్జీలు వస్తున్నాయని ఈ విషయంపై తాహసిల్దారులు ప్రత్యేక దృష్టి సాధించి వాటికి పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, విద్యుత్, ఆర్ డబ్లూ ఎస్, వ్యవసాయం ,గ్రామీణా భివృద్ధి, వెలుగు, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యేపుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా 28 లక్షల 24 వేల 776 రూపాయలను నియోజకవర్గం లోని 33 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక చెక్కులను అందజే శారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు 2కోట్ల 22 లక్షల 25వేల506 ల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించామని తెలి పారు. ప్రజలు ఏదైనా జబ్బులు చేసి ఆసుపత్రిలో చేరి లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకొని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు ఇంటి పెద్ద కొడుకుగా అండగా నిలిచి ఆర్థిక సాయం అందిస్తు న్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ ,నియోజవర్గ కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికార ులు,కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మారణాయుధాలతో పాటు గ్యాంగ్ ముఠాను అరెస్ట్ చేసిన అనంత పోలీసులు



ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఎస్పి

( మొదటి పేజీ తరువాయి ) నిర్వాహకుడు నల్లి రాజశేఖర్ రెడ్డి అక్రమంగా గన్ కల్గిఉండి గన్ తో హాల్ చల్ చేయడంపై అనంతపురం 2 వ పట్టణ పోలీసు స్టేషన్లో ఈనెల 12 వ తేదీన కేసు నమోదయింది అన్నారు. జిమ్ నిర్వాహకుడి వద్ద గన్ దొరకడాన్ని తీవ్రంగా పరిగణ ించి లోతుగా విచారణ చేపట్ట డంతో ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. అనంతపురంలో జిమ్ నిర్వహకుడు వద్ద గన్ దొరికడాన్ని జిల్లా ఎస్పీ పి. జగదీష్, తీవ్రంగా పరిగణిం చారు. వెంటనే వివరాలు ఛేదించాలని ఆదేశించారు. దీంతో అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాస రావు అద్వర్య ంలో అనంతపురము 2 టౌన్ ఇన్స్పెక్టర్ ఎం.శ్రీకాంత్ , 3 టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ, రాజేంద్ర నాథ్ యాదవ్, సిసి ఎస్ సి ఐ, శేషగిరి, బొమ్మనహాల్ ఎస్సై ,ఎస్.నబీ రసూల్ 2 టౌన్ పిఎస్ ఎస్సై సి. ఋషేంద్ర బాబు, సిసిఎస్ సిబ్బంది సిబ్బంది, 2 టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పడ్డారు. జిల్లా ఎస్పీ ప్రత్యేక పోలీసు బృందంతో కలసి గురువారం సాయంత్రం పక్కా రాబడిన సమాచారంతో స్థానిక ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే ట్రాక్ సమీప ప్రాంతంలో ముగ్గురు నిందితులను పోలీసు బృందాలు అరెస్టు చేశారు. మారణాయుధాలు సరఫరా చేస్తున్న వారి వెనుక ఎంతటి వారున్నా చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. స్వాధీనం చేసుకున్నమారణాయుధాలు ఒక్కో గన్ 20 వేల నుండీ 30 వేలు అక్రమ ఆదాయం వస్తుందనే దురాశకు పాల్పడ్డారన్నారు.అలాగే ఒక్కో కంట్రీ మేడ్ గన్‌ను మధ్యప్రదేశ్ ప్రాంతాల్లో సుమారు .40 వేల నుండి .50 వేల వరకు కొనుగోలు చేసి, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో విక్రయిస్తే ఒక్కో గన్‌పై .20 వేల నుండి 30, వేల వరకు అక్రమ లాభం పొందే అవకాశం ఉన్నట్లు వారు భావించారు. ఇదే ఆశతో ఎక్కువ సంఖ్యలో గన్స్‌ను తెప్పించి విక్రయించేందుకు కుట్ర పన్నినట్లు పోలీసులు తెలిపారు. ఈక్రమంలోనే ముగ్గురు పోలీసులకు చిక్కారు. ఈ కేసు సేదించిన పోలీసులు అధికారులను మరియు పోలీసు బృందాలను జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతపురము అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాస రావు మరియు అనంతపురము 2 టౌన్ , 3 టౌన్ సి.ఐ లు శ్రీకాంత్ , రాజేంద్రనాథ్ యాదవ్, సిసిఎస్ ,సీఐ. శేషగిరి, బొమ్మనహాల్ ఎస్సై ,ఎస్.నబీ రసూల్ 2 టౌన్ పిఎస్ ఎస్సై ,సి. ఋషేంద్ర బాబు, అనంతపురము 2 టౌన్ పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ. అమరేశ్వర్, కానిస్టేబుళ్ళు వన్నూరప్ప, అంజన కుమార్, సుధాకర్, పాండవ, మరియు సిబ్బంది పాల్గొన్నారుని వారికి ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి జగదీష్ అభినందనలు తెలిపారు.

## పిజిఆర్ఎస్ ద్వారా సమస్యల పరిష్కారం వేగవంతం

### రాయదుర్గం ప్రజాదర్బార్లో ఎమ్మెల్యే కాలవ.



ప్రజాదర్బార్ లో అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

రాయదుర్గం డిసెంబర్ 26 ప్రభాతవార్త

పిజిఆర్ఎస్ సిస్టం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం వేగవంతమవుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. రాయదుర్గం పట్టణంలో శుక్రవారం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబులు పిజిఆర్ఎస్ సిస్టంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ఫిర్యాదుదారుల నుండి అందిన అర్జీలపై మండల, డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతి దిశలోను సమీక్షిస్తూన్నందున త్వరగా పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నామన్నారు. నాణ్యమైన పరిష్కార మార్గానికి పిజిఆర్ఎస్ విధానం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఇప్పటి వరకు తాను 463 ఫిర్యాదులు స్వీకరిస్తే... అందులో 207 ఫిర్యాదులను పరిష్కారం చేయడం జరిగిందన్నారు. మిగిలినవి సంబంధిత అధికారుల పరిశీలనలో ఉన్నాయన్నారు. తాను స్వీకరించిన ప్రతి ఫిర్యాదును ఆన్లైన్ లో అప్ లోడ్ చేస్తామన్నారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో కొందరి ఫిర్యాదుదారుల ఆధార్ నంబర్లు కర్ణాటక ప్రాంతానికి చెందినవి కావడంతో సమస్య తలెత్తుతోంద`న్నారు. కర్ణాటక ఆధార్ నెంబర్ ఉన్న అర్జీలను పీజీఆర్ఎస్ లో నమోదు చేయడం సాధ్యపడటం లేదన్నారు. అట్లాంటి వాటిని నేరుగా అధికారులకు పంపడం జరుగుతుందన్నారు. వాటిపై సమీక్ష చేసే అవకాశం లేనందున ఫిర్యాదులు చేసేటప్పుడు స్థానికంగా ఆధార కార్డు ఉన్న బంధువుల పేర్లతో ఫిర్యాదు చేయించాలని ఎమ్మెల్యే కాలవ సూచించారు.

## సత్యసాయి జిల్లా రబ్బీ జట్టు ఎంపిక

### ఈ టీం రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుంది.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జట్టు

హిందూపురం డిసెంబర్ 26 ప్రభాతవార్త

సత్య సాయి జిల్లా సబ్ జూనియర్స్ బాలబాలికల రగ్బీ రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టు ఎంపిక అయింది. సత్యసాయి జిల్లా రగ్బీ అసోసియే షన్ జిల్లా కార్యదర్శి యాసిన్ ఆధ్వర్యంలో కే బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ఎంపీగా జరిగింది. ఈ పోటీలలో అమరాపురం, గుడిబండ, హిందూపురం, జిల్లా వ్యాప్తంగా 60 మంది క్రీడాకారులు పాల్గొం టారని తెలిపారు. ఈనెల 29 నుండి కర్నూలులో జరిగే ఆంధ్రప్రదేశ్ జిల్లా రగ్బీ క్రీడలలో క్రీడాకారులు పాల్గొంటారని ఈ సందర్భంగా తెలిపారు.